ప్రజాకలం
శుక్రవారం, జనవరి 26, 2024

# ఉక్రేయిన్ యుద్ధానికి రెండేళ్లు

సైనికచర్య పేరుతో ఉక్రెయిన్‌పై రష్యా ప్రారంభించిన యుద్ధానికి నెలలో రెండేళ్లు పూర్తి కానుంది. అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ? రష్యా మధ్య ఉన్న ఆధిపత్య పోరు ఉక్రెయిన్‌ను యుద్ధక్షేత్రంగా మార్చింది. నిత్యం బాంబుల మోతతో ఈ ప్రాంతం దద్దరిల్లుతున్నది. వేలాది మంది సైనికులు యుద్ధంలో ప్రాణాలు విడుస్తున్నారు. ఎందరో అమాయకులు, చిన్నారులు సైతం బాంబు దాడులకు బలయ్యారు. రూ.కోట్లు ఆయుధాల రూపంలో కాలిపోతున్నాయి. భవనాలు శిథిలాలుగా మారుతున్నాయి. వీధులు తుపాకీ చప్పుళ్లతో, సైనిక కవాతుతో మార్మోగుతున్నాయి. బంకర్లు ప్రజలతో నిండిపోతున్నాయి. ఏడాదిగా యుద్ధం మిగిల్చిన నష్టం అంతాఇంతా కాదు. కేవలం ఉక్రెయిన్, రష్యాపై మాత్రమే కాదు ప్రపంచమంతటిపై ఈ యుద్ధ ప్రభావం ఏదో రూపంలో పడింది.ఓ వైపు రష్యాబి ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్నది. మరో వైపు ఆ రెండు దేశాల సరిహద్దుల్లో దారుణం చోటుచేసుకుంది. ఈ రెండు దేశాల సరిహద్దుల్లో రష్యా దేశానికి చెందిన ఒక విమానం కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు దుర్మరణం చెందారు. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో కలకలం చెలరేగింది. యుద్ధం నేపథ్యంలో రష్యా సైనిక దళాలు ఉక్రెయిన్ దేశానికి చెందిన సైనికులను సజీవంగా పట్టుకున్నాయి. వారిని యుద్ధ ఖైదీలుగా తమ దేశంలోని జైల్లో బంధించాయి. కారణాలు తెలియదు గాని రష్యా ఆ యుద్ధ ఖైదీలను ప్రత్యేక విమానంలో నిర్మానుష్య ప్రాంతానికి తరలిస్తోంది. యుద్ధ ఖైదీలు, ఆరుగురు రష్యా సైనిక సిబ్బంది, మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి రష్యా సైనిక విమానం రన్ వే నుంచి బయలుదేరి వెళ్ళింది. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గో రోడ్ ప్రాంతంలో కుప్పకూలింది. బుధవారం జరిగిన ఈ ఘటనలో 65 మంది దుర్మరణం చెందారు.బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఈ విమానం కుప్పకూలింది. దీంతో అందులో ఉన్న 65 మంది మంటల్లో కాలిపోయారు. విమానంలో ఉన్న ఇంధనం ట్యాంకులు పేలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయని రష్యా రక్షణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదానికి కారణాలు ఇంతవరకు తెలియ రాలేదు. అయితే రష్యా తమ దేశానికి చెందిన వారిని అక్రమంగా పట్టుకొని ఇలా కావాలనే చంపిందని.. దానికి ప్రమాదం జరిగిందని చెబుతోందని ఉక్రెయిన్ రక్షణ శాఖ ఆరోపిస్తోంది. రష్యా రక్షణ శాఖకు సంబంధించిన విమానం కూలిపోవడం అనుమానాలకు తావిస్తోందని అంటోంది. మరోవైపు ఈ ప్రమాదానికి సంబంధించి రష్యా ఇంతవరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.. ఈ ప్రమాదంలో ఎవరైనా బతికి బట్ట కట్టారా? అనే ప్రశ్నకు రష్యా రక్షణశాఖ వద్ద సమాధానం లేదు. ఈ ఘటన కు కారణాలు అన్వేషిస్తున్నామని రక్షణ శాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాదు ప్రత్యేక సైనిక మిషన్ విమానం కూలిన ప్రాంతానికి బయలుదేరిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.ఉక్రెయిన్ తో యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా దళాలు సరిహద్దుల్లో మాటు వేసి ఉన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ దేశంలోనే పలు నగరాలను ఆక్రమించాయి. అయితే ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో రష్యా విజయం సాధించకపోయినప్పటికీ.. ఉక్రెయిన్ ఆర్థిక మూలాలపై తీవ్రంగా దెబ్బ కొట్టింది. నీటి ప్రాజెక్టులను నాశనం చేసింది. విద్యుత్ ప్రాజెక్టులను పేల్చివేసింది. పలు నగరాలలో కీలక కట్టడా లను కూల్చివేసింది. అయినప్పటికీ రష్యాకు ఉక్రెయిన్ వెన్ను చూపించలేదు. ఉక్రెయిన్ దేశానికి అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు అండదండలు అందిస్తుండడంతో యుద్ధం ఇంకా రావణకాష్టం లాగా రగులుతూనే ఉంది.అయితే ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలను తరలిస్తుండగా విమానం ప్రమాదం జరగడం.. వారంతా చనిపోవడంతో ఇదంతా రష్యాకు ఇష్టం లేకనే ఇలా ప్లాన్ చేసి చంపేసిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎందుకంటే తన ప్రత్యర్థులను అప్పగించడం కంటే చంపడానికే రష్యా మొగ్గు చూపుతుంది.అయితే.. తాజాగా ఈ అంశంపై నాటో చీఫ్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ యుద్ధం ఇప్పుడప్పుడే ఆగదని, ఇది సుదీర్ఘకాలం కొనసాగుతుందని కుండబద్దలు కొట్టాడు. ప్రపంచ దేశాల్లోనూ ఇదే అభిప్రాయం నెలకొందని ఆయన పేర్కొన్నాడు. ఉక్రెయిన్ దూకుడు పెంచి రష్యాపై ప్రతిదాడులు మొదలుపెట్టడం వల్ల.. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందన్నారు. జర్మనీకి చెందిన ఓ మీడియా గ్రూప్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్టోల్టెన్‌బర్గ్ మాట్లాడుతూ.. "చాలా యుద్ధాలు మొదలైనప్పుడు, ఊహించిన దానికంటే ఎక్కువ కాలం కొనసాగుతాయి. కాబట్టి.. ఉక్రెయిన్‌లో సుదీర్ఘ యుద్ధానికి మనల్ని మనం సిద్ధం చేసుకోవాలి" అని తెలిపారు.ఉక్రెయిన్‌లో వీలైనంత త్వరగా శాంతి స్థాపించబడాలని తాను కోరుకుంటున్నానని స్టో?ల్టెన్‌బర్గ్ అభిప్రాయపడ్డారు. అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ, ఉక్రేనియన్లు తమ పోరాటం ఆపేస్తే.. అప్పుడు వారి దేశం తుడిచిపెట్టుకుపోతుందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలని అన్నారు. అయితే.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ బలగాల్ని వెనక్కు రప్పిస్తే.. యుద్ధం సద్దుమణుగుతుందని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ నాటో సభ్యత్వం గురించి మాట్లాడుతూ.. తప్పకుండా ఆ దేశం నాటోలో ఉంటుందనడంలో సందేహం లేదన్నారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు అవసరమని.. లేకపోతే చరిత్ర పునరావృతమవుతుందని స్టోల్టెన్‌బర్గ్ హెచ్చరించారు.

# నిధులున్నా... కనిపించని అభివృద్ధి...

హైదరాబాద్, జనవరి 25: నగర శివారు మున్సిపల్కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఫండ్స్ఫుల్ గా ఉన్నప్పటికీ డెవలప్ మెంట్మాత్రం జరగడంలేదు. కొన్ని మున్సిపాలిటీల్లో కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేకపోవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉన్న గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం అయినప్పటికీ.. నాటితో పోలిస్తే ప్రస్తుత పరిస్థితులు అధ్వానంగా మారాయి. గతంలో సమస్యలుంటే స్థానికంగా ఉండే సర్పంచ్ ని అడిగితే ఎంతో కొంత పనులు జరిగేవి. ఇప్పుడు మేయర్లు, చైర్మెన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను అడగలేని పరిస్థితి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ చాలా ప్రాంతాల్లో నేటికీ నల్లా కనెక్షన్లు లేవు. వర్షాలు కురిసిన సమయంలో ఇబ్బందులు పడే ప్రాంతాల్లోనూ కనీస చర్యలు తీసుకోలేదని, చెరువుల అభివృద్ధిని పట్టించుకోవడంలేదని పాలకులపై ప్రజలు మండిపడుతున్నారు. చెత్త నిర్వహణ లేకపోవడంతో రోడ్లపై, ఖాళీ ప్రాంతాల్లో పారేస్తుండటంతో ఆ ప్రాంతాలు కంపుకొడుతున్నాయి. 2018 ఆగస్టులో ప్రభుత్వం కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేసినప్పటికీ.. అవి పేరుకు మాత్రమే అన్నట్లుగా ఉన్నాయి. పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చిన ప్రభుత్వం చుట్టుపక్కల గ్రామాలను కూడా విలీనం చేసింది. పట్టణాలుగా మార్చడం వల్ల అభివృద్ధి జరుగుతుందని జనం అనుకున్నప్పటికీ.. జనాలపై పన్నుల భారం పెరిగిందే తప్ప డెవలప్ మెంట్ కనిపించడంలేదు. విలీన గ్రామాల్లో ఎలాంటి మౌలిక వసతులు కల్పించడం లేదు. మున్సిపాలిటీల ఏర్పాటు సమయంలో, ఎన్నికలప్పుడు ఎన్నో హామీలిచ్చిన ప్రభుత్వం ఆ తర్వాత పట్టించుకోలేదు. కంకర తేలిన రోడ్లకు, కూలిన డ్రైనేజీలకు కూడా రిపేర్లు చేయించడం లేదు. గ్రేటర్ శివారులోని బోడుప్పల్, ఫీర్జాదిగూడ, జవహర్‌నగర్, నిజాంపేట, బడంగ్‌పేట, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు 22 మున్సిపాలిటీలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కొన్ని మినహా ఒక్కో కార్పొరేషన్ లో రూ.10 నుంచి రూ.20 కోట్ల వరకు, మున్సిపాలిటీల్లో రూ.5నుంచి రూ.10 కోట్ల వరకు జనాల నుంచి పన్ను రూపంలో వసూలైన ఫండ్స్ఉన్నాయి. కానీ వీటిని జనం కోసం ఖర్చు పెట్టేందుకు మేయర్లు, చైర్మన్లు ముందుకు రావడం లేదు. కొన్నిచోట్ల వివాదాలు నెలకొనడంతో పనులు ఆగిపోతున్నాయి. మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మెయిన్ రోడ్డును 2 కి.మీ మేర వైడెనింగ్ చేసేందుకు రెండేండ్ల కిందట ఫండ్స్రిలీజ్ చేశారు. మొదట 100 అడుగులతో సెంట్రల్ లైటింగ్ విభాగాలతో పనులు పూర్తిచేయాలని నిర్ణయించారు. అయితే, నిధులు సరిపోవడం లేదంటూ స్థానికులు జోక్యం చేసుకుని.. 55 అడుగుల వెడల్పు మాత్రమే చేయాలంటూ పట్టుబట్టడంతో ఆ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి జనం అవస్థ పడుతున్నారు. మరికొన్ని చోట్ల అడ్డగోలుగా ఖర్చు చేస్తున్నారన్న ఆరోపణలతో డెవలప్ మెంట్ పనులు ముందుకు సాగడం లేదు. కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆ మేరకు తగిన స్టాఫ్ను కేటాయించ లేదు. చాలా మున్సిపాలిటీల్లో ఇన్ చార్జిలు, డిప్యూటేషన్లపై వచ్చిన వారే డ్యూటీలు చేస్తున్నారు. ప్రతి 10 వేల మంది జనాభాకు 28 మంది సిబ్బంది(కార్మికులు) ఉండాలని రూల్స్ చెబుతున్నప్పటికీ.. సిబ్బంది మాత్రం తక్కువగా ఉంటున్నారు. అన్ని మున్సిపాలిటీలకు స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేసిన సర్కార్ వాటిని నడిపేందుకు డ్రైవర్లను నియమించకపోవడంతో కొన్నిచోట్ల వెహికల్స్మూలనపడ్డాయి. దీంతో కాలనీల్లో వారాల తరబడి చెత్త పేరుకపోయి కంపుకొడుతున్నాయి. చాలాచోట్ల డంపింగ్యార్డులు లేక చెత్తను వేరే ప్రాంతాలకు తరలిస్తుండటంతో గొడవలు జరుగుతున్నాయి. డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల ఏర్పాట్లు కూడా ముందుకు సాగడం లేదు. కనీస సౌలతులు కల్పించకుండానే మున్సిపల్ ఆఫీసర్లు స్థానికుల నుంచి అన్ని ట్యాక్సుల వసూలు చేస్తున్నారు.బండ్లగూడ జాగీర్మున్సిపల్కార్పొరేషన్ లో విలీనమైన పీరం చెరువు, గంధంగూడ గ్రామపంచాతీయల్లో సమస్యలు ఎప్పట్లాగే ఉన్నాయి. కార్పొరేషన్అయ్యాక సమస్యలు తీరుతాయని స్థానిక జనం ఆశించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఇక్కడ ఆస్తి పన్నుల ద్వారా ఏడాదికి రూ.30 కోట్లు, ఇండ్ల పర్మిషన్స్ ద్వారా కార్పొరేషన్ కు భారీగానే ఆదాయం వస్తోంది. కానీ అభివృద్ధి మాత్రం జరగడం లేదు. కార్పొరేషన్ పరిధిలో కనీసం శ్మశాన వాటికలు లేవు. అంత్యక్రియల కోసం ఇక్కడి నుంచి జీహెచ్ఎంసీ పరిధిలోని లంగర్ హౌస్కు వెళ్లాల్సి వస్తోంది.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్ని పన్నుల ద్వారా ఏడాదికి రూ.50 కోట్ల ఆదాయం వస్తోంది. ప్రస్తుతం రూ.20 కోట్ల ఫండ్స్ఉన్నాయి. కానీ డెవలప్ మెంట్ కోసం కార్పొరేషన్ ఎలాంటి ఖర్చు చేయడం లేదు. రోడ్లు, డ్రైనేజీ, నాలాలు ఇలా అనేక సమస్యలతో జనం ఇబ్బంది పడుతున్నారు.రెండు లక్షల జనాభా ఉన్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లో ఎలాంటి అభివృద్ధి జరగడంలేదు. కార్పొరేషన్ఏర్పడిన తర్వాత కూడా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. బాలాజీనగర్ లో డ్రైనేజీ సమస్య తో పాటు రోడ్లు, వాటర్ ప్రాబ్లమ్ ఇలా అనేక సమస్యలు వేధిస్తున్నాయి.

# ఆ నలుగురి ఎమ్మెల్యేల వెనుక మాజీ మంత్రి..?

మెదక్, జనవరి 25 : తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం చర్చనీయాంశమైంది. తెలంగాణ రాజకీయల్లో త్వరలో మార్పులు జరుగబోతున్నాయా? అధికార కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టిందా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన ముగించుకుని ఇటీవలే రాష్ట్రానికి వచ్చారు. ఆయనను ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం కలిశారు. ఒకేసారి నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం చర్చనీయాంశమైంది. వీరంతా కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నలుగురు ఎమ్మెల్యేల్లో సునీతా లక్ష్మారెడ్డి గతంలో కాంగ్రెస్‌లో పనిచేశారు. ఇక కొత్త ప్రభాకర్‌రెడ్డి గులాబీ బాస్ కేసీఆర్‌కు సన్నిహితుడు. మహిపాల్‌రెడ్డి, మణిక్‌రావు మొదటి నుంచి కేసీఆర్ వెంటనే నడుస్తున్నారు.ఇక ఉమ్మడి మెదక్ జిల్లాపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనల్లుడు హరీశ్‌రావుకు మంచి పట్టు ఉంది. ఆ జిల్లా పార్టీ వ్యవహారాలన్నీ ఆయనే చూసుకుంటున్నారు. చీమ చిటుక్కుమన్నా హరీశ్‌రావుకు తెలిసిపోతుంది. అలాంటిని నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం ఇప్పుడ బీఆర్ఎస్‌లోనూ చర్చనీయాంశమైంది. హరీశ్‌రావుకు ఈ విషయం తెలియదని సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు చెబుతున్నారు. కానీ, దీనిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హరీశ్‌రావే వారిని పంపించి ఉంటారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆయనకు తెలియకుండా వెళ్లడం సాధ్యం కాదని బీఆర్ఎస్ భవన్‌లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నట్లు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ గొడవల కారణంగానే కేసీఆర్ జారి పడ్డారని కూడా సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి నలుగురు ఎమ్మెల్యేలు వారికి తెలియకుండా సీఎం రేవంత్‌రెడ్డిని కలవడంపై గులాబీ భవన్‌లోనూ గుసగుసలు మొదలయ్యాయి. కుటుంబంలో విభేదాల కారణంగానే హరీశ్‌రావు నలుగురు ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ వద్దకు పంపించారని ప్రచారం జరుగుతోంది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఈమేరకు ఆరోపణ చేశారు. ఇప్పుడు నలుగురని, త్వరలో 26 మంది అవుతారని కూడా జోష్యం చెప్పారు.




# మరాఠాల మహార్యాలీకి తెలుగు ముంబైకర్ల సంఘీభావం



ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 25 "మేమెంత మందిమో మాకంతా వాటా" మరాఠా (కాపు) రిజర్వేషన్ కోసం మనోజ్ జరాంగే పాటిల్ నేతృత్వంలో చేపట్టిన ఆందోళన ర్యాలీ ఉప్పెనలా ముంబైవైపు కదులుతోంది. జిల్లా జాల్నా, అంతరవాలి సరాటి నుంచి జనవరి 20న ప్రారంభమై 5వ రోజు పుణే చేరుకుంది. ముఖ్యంగా ఈ ఊరేగింపు కొనసాగే రోడ్లపై 8నుంచి 10కిలోమీటర్ల పొడవున పోరు జెండాలతో రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి.

ఛత్రపతి శివాజీ మహారాజు తోపాటు "ఏక్ మరాఠా లాక్ మరాఠా" అనే నినాదాలతో పరిసరాలన్నీ మారుమోగుతున్నాయి. శాంతియుతంగా ఈ మహార్యాలీ కొనసాగేందుకు వేలాది మంది స్వచ్ఛంద సేవకులు మద్దతుగా నిలుస్తున్నారు. నిన్నటి పుణే జిల్లా మీదుగా జనవరి 26న శుక్రవారం ముంబైలోని అజాద్ మైదానం చేరనుంది.

అయితే ప్రభుత్వానికి టెన్షన్ పెరిగిందని అంటున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిందే తోపాటు డిప్యూటీ సీఎంలు ఎన్ని విధాలా ప్రయత్నించి నప్పటికీ ఫలితం ఇంతవరకు దక్కలేదు. తమ "మరాఠా రిజర్వేషన్ హక్కు" లభించేవరకు వెనుతిరిగేది లేదంటూ జరాంగే పాటిల్ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా తమ మరాఠా (కాపు) కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిస్తున్నారు. ఇట్టి ఐతిహాసిక రిజర్వేషన్ల హక్కుల పోరాటానికి ముంబై తెలుగు బహుజన ఫోరం కన్వీనర్ ఎల్డి రఘునాథ్ పద్మశాలి, ముంబై తెలుగు కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్ కురుమ గార్లు సంఘీభవాన్ని ప్రకటించారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా 33వేల నానాలతో మువ్వన్నెల జెండా చిత్రించి దేశ భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు




గజ్వేల్:25 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

ఏమిచ్చిన భారతమాత సేవను తీర్చుకోలేమని గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 33వేల నానాలను ఉపయోగించి వినూతన ఆలోచనతో అత్య అద్భుతంగా రెపరెపలాడుతున్న మువ్వన్నెల మన భారత జాతీయ జెండాను 3రోజులు శ్రమించి 10అడుగుల పొడవు, 8అడుగుల వెడల్పుతో చిత్రించి రామకోటి కార్యాలయంలో గురువారం నాడు ఆవిష్కరించి దేశభక్తి చాటుకున్నాడు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవభక్తి ముఖ్యమే అంతకు మించి ముందు దేశభక్తి ముఖ్యమన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సుధీనం అన్నారు. మాతృభూమి కోసం తమ, ధన, మాన ప్రాణాలను త్యాగం చేసిన వారెందరో వారందరికి ఈ చిత్రం అకితమిచ్చాడు. గత 30సంవత్సరాల నుండి భారతదేశం చిత్ర పాఠాలు, జాతీయ జెండాలు ఎన్నోనెరకాలుగా ఎన్నో చిత్రించానని మరెన్నో చిత్రించి భారత మాత రుణం తీర్చుకోవాలని ఉందన్నారు.

## భారత రాజ్యాంగ రథయాత్ర విజయవంతం చేయగలరు జిల్లాలో బీసీ,ఎస్సి, ఎస్టీ & మైనార్టీ అగ్రకుల ప్రజాస్వామ్య వాదులు, అంబేద్కర్ వాదులు పాల్గొనాలని పిలుపు




నిజామాబాద్:(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 25

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డా.విశారదన్ మహరాజ్ గారి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో భారత రాజ్యాంగ రథయాత్రను నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రచార రథయాత్ర కార్యక్రమం 26/01/2024 నాడు కంటేశ్వర్ నుండి అంబేడ్కర్ ఫులాంగ్ చౌరస్తా వరకు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, ధర్మ సమాజ్ పార్టీ అభిమానులు, బీసీ ,ఎస్సీ, ఎస్టీ , విద్యావంతులు మరియు మైనారిటీలు అగ్రకుల ప్రజాస్వామ్య వాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేస్తూ ఆహ్వానిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుమన్ మహారాజ్,జిల్లా ప్రచార కమిటీ నాయకులు ప్రేమ్,మహిపాల్,అనిల్ పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం

**విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా**

**తొర్రూరు డివిజన్ అధ్యక్షులు కే.బోజాలు, ఎస్.నర్సయ్య.**

**18వ రాష్ట్ర మహాసభకు బయలుదేరిన విద్యుత్ బిసి ఉద్యోగులు.**



ప్రజా కలం ప్రతినిధి (తొర్రూరు):

ఐక్య పోరాటాలతోనే తమ హక్కులను సాధించు కోవడం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండాలని విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే.బోజాలు తొర్రూరు డివిజన్ అధ్యక్షులు సలుగు నర్సయ్య లు పిలుపునిచ్చారు. హైదరాబాదులోని ది ఇన్సిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియంలోని విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం 18వ రాష్ట్ర మహాసభకు తొర్రూరు డివిజన్ పరిధిలోని బీసీ విద్యుత్ ఉద్యోగులు గురువారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే రాష్ట్ర మహాసభకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పాల్గొని బీసీ విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. బీసీ విద్యుత్ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకుందామని అన్నారు. రాష్ట్ర మహాసభకు వెళ్లిన వారిలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి మెట్టు రామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి వంశీ, ఉపాధ్యక్షులు మత్స సునీల్, కోశాధికారి టి యాకన్న, సహాయ కార్యదర్శి కే అశోక్, మహిళా విభాగం సభ్యురాలు ఉమారాణి, సలహాదారులు డి కోటిలింగం తదితరులు ఉన్నారు.




## సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం)ఇచ్చిన దేశ వ్యాపిత ట్రాక్టర్, బైక్ ఇతర వాహనాల ర్యాలీని జయప్రదం చేయండి

**ఆలేరు జనవరి 25(ప్రజాకలం ప్రతినిధి):**

మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పదమూడు నెలలు గా ఢిల్లీ సరిహద్దులో విరామం లేకుండా జరిగిన సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో దేశ రైతాంగం నిర్వహించిన వీరోచిత పోరాటానికి తలొగ్గిన బీ జే పీ మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన మోడీ నేటికీ ఆ చట్టాలను సంపూర్ణంగా రద్దు ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండారి డేవిడ్ కుమార్ ఆరోపించారు.గురువారం నాడు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మరియు ప్రజా సంఘాల జిల్లా జనరల్ బాడీ సమావేశం,ఆలేరు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కేంద్ర కార్యాలయంలో జరిగినది.సమావేశానికి పీ వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ,రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్న సమయంలో మోడీ,కనీస మద్దతు ధర (ఎం ఎస్ పీ)ను అమలు చేస్తానని చెప్పాడని నేటికీ దాని అమలుకు మోడీ ప్రభుత్వం పూనుకొలేదని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లో రైతులు, రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, బీ జే పీ కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కొడుకు రైతులపై బహిరంగంగా,ఉద్దేశ్య పూర్వకంగా తన వాహనంతో తొక్కించిన దుర్మార్గానికి పాల్పడిన ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రిని బర్తరఫ్ చేయాలని,మంత్రి కొడుకుపై హత్యా నేరం పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయగా సరేనని ఒప్పుకొని అమలు చేయలేదని,రైతు ఉద్యమం సందర్భంగా ఏడువందల యాబై మంది రైతులు చనిపోయారని,వారికి నష్ట పరిహారం ఇస్తామని కూడా హామీ ఇచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరించడం రైతు వ్యతిరేక విధానాలలో భాగంగానే చూడాలని అన్నారు. విద్యుత్ సవర బిల్లు ను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయగా ఒప్పుకొని అమలు చేయకపోగా బీ జే పీ అధికారంలో ఉన్న రాష్ట్రంలలో అమలు చేస్తూ,దేశ మంతటా అమలు చేయడానికి మోటార్లకు మీటర్లు పెట్టే కుట్రలను వేగవంతం చేస్తున్నదని ఆరోపించారు. మోడీ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు,ఫాసిస్టు విధానాలు,మతోన్మాద, హిందూత్వ,మనువాద విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న, ఎస్ కే ఎం, ఆల్ ట్రేడ్ యూనియన్ లు సంయుక్తంగా ఇచ్చిన దేశ వ్యాపిత పారిశ్రామిక సమ్మె,గ్రామీణ బంద్ ను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని,అన్ని వర్గాల ప్రజలు,రైతులు, కూలీలు,కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర బోయిన రాజయ్య,జిల్లా ఉపాధ్యక్షులు బర్మ బాబు, పీ ఓ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.సీత, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, పీ వై ఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆలేరు సబ్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్ కీవడం హర్షనీయం

**తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి**



గజ్వేల్: 25 జనవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి )

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ కోదండరామ్ ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిపించిన రథసారథి తెలంగాణ నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ వచ్చేదాకా యూనివర్సిటీలను,రాజకీయ పార్టీలను ఏకం చేసి తెలంగాణ ఉద్యమం ముందుండి నడిపించి తెలంగాణ రావడానికి కృషి చేసిన ప్రొఫెసర్ కోదండరాం కి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఇచ్చినందుకు గవర్నర్ తమిళిసై సుందర రాజన్ కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన డాక్టర్ లింగం

గజ్వేల్:25 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న మీడియా సేవలు మరువలేనివి అని డాక్టర్ లింగం అన్నారు గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గజ్వేల్ అధ్యక్షులు డాక్టర్ లింగం చేతుల మీదుగా సారథి ఛానల్ నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా నిలుస్తుందని సారథి ఛానల్ రాబోయే రోజుల్లో మంచి గుర్తింపు పొందాలని సారథి ఛానల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు

## జెండా ఆవిష్కరణ వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం తప్పని సరిగా పెట్టాలి- డి బి ఎస్ నాయకులు

గజ్వేల్:25 జనవరి 2024 (ప్రజా కలం ప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాల కన్న గొప్పనైనా రాజ్యాంగం రచించి మన దేశానికి అందించిన మహనుబావుడు చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి జెండా ఆవిష్కరణ వద్ద తప్పనిసరిగా పెట్టాలని గురువారం నాడు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు లు గజ్వేల్ డిప్యూటీ తహశీల్దార్ భార్గవ్ కు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి మహనుబావుల పోరాట ఫలితంగా స్వతంత్ర వస్తే ఈ దేశానికి దశ దిశను నిర్దేశించాలని గొప్ప మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలను అధ్యాయం చేసి మన దేశానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులలో గొప్ప రాజ్యాంగం రచించడం జరిగిందన్నారు.

సర్వసత్తాక, సామ్యవాద, గణతంత్ర దేశంగా చేసిన మహనుబావుడు అంబేద్కర్ కాబట్టి ఆ మహనుబావుడు చిత్రపటాన్ని ప్రతి జెండా ఆవిష్కరణ



సందర్భంగా పెట్టాలని గజ్వేల్ తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం ద్వారా వివిధ రకాల పార్టీ వారికి,అన్ని రకాల వ్యాపార,వాణిజ్య సంస్థల వారకి, యువజనులకు తమరి ద్వారా ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు.

## రెండు మొబైల్ ఫోన్ల రికవరీ – బాధితులకు అందజేత

ఎల్లారెడ్డి జనవరి 25 ప్రజా కలం ప్రతినిధి : చోరీకి గురైన రెండు మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి గురువారం బాధితులకు అందజేసినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ సిహెచ్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన రాజేష్ అనే వ్యక్తి తన రెడ్మీ 8 ఏ మొబైల్ ఫోన్ను గత సంవత్సరం నవంబర్ 12వ తేదీన పట్టణంలో పోగొట్టుకున్నాడని తెలిపారు. అనంతరం ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు చోరీకి గురైన ఆయన మొబైల్ ఫోన్ను లింగంపేట మండలంలోని జల్దిపల్లి గ్రామంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. దానిని రికవరీ చేసి బాధితుడికి అందించామన్నారు. అలాగే మండలంలోని సోమార్పేట్ గ్రామానికి చెందిన చాకలి బాలరాజ్ అనే వ్యక్తి తన మోటో ఈ ప్లస్ మొబైల్ ఫోన్ను గత సంవత్సరం మార్చి 7వ తేదీన ఎల్లారెడ్డి పట్టణంలో పోగొట్టుకున్నాడన్నారు. అనంతరం ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్ తుమ్మెద గ్రామంలో సదరు మొబైల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించామన్నారు. తదనంతరం దానిని రికవరీ చేసి బాధితుడు బాల్ రాజుకు అందించినట్లు ఎస్సై తెలిపారు. రద్దీ ప్రదేశాలలో తిరిగేటప్పుడు ప్రజలు తమ విలువైన బంగారు వస్తువులు గాని మొబైల్ ఫోన్లు గాని జాగ్రత్తగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. సీఈఐఆర్ అనే వెబ్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు సుమారు 80 కి పైగా మొబైల్ ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు ఆయన తెలిపారు.





# ప్రజలు తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- కామారెడ్డి సబ్ డివిజన్ హెడ్ భూమన్న...**

ఎల్లారెడ్డి, జనవరి 25, ప్రజా కలం ప్రతినిధి : ప్రజలు తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి పోస్టల్ సబ్ డివిజన్ హెడ్ భూమన్న కోరారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి సబ్ పోస్ట్ ఆఫీస్ లో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందన్నారు. తపాలా శాఖలోని పొదుపు, ఇన్సూరెన్స్ పథకాల గురించి గ్రామ ప్రజలందరికీ వివరించేలా ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓర్సిస్ మహబూబ్ రెడ్డి, స్థానిక పోస్టుమాస్టర్ కాశీరాం, పోస్టల్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, బీపీఎం, సిబ్బంది, పాల్గొన్నారు.

# దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు

**- దేవాలయాలలో చోరీలు నిర్వహించే ముఠాలోని ఆరుగురు వ్యక్తుల అరెస్టు.**

**- హనుమంతుడి అశ్వవాహనాలు, 60 వేల నగదు ఆటో ట్రాలీ స్వాధీనం. - తొర్రూరు డిఎస్పి జీ. వెంకటేశ్వర బాబు.**



తొర్రూరు ప్రతినిధి జనవరి 25 (ప్రజా కలం) తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని దేవాలయాలు తదితర వాటిలో దొంగతనాలు చేస్తున్న ముఠాను కోవడంలో సీసీ కెమెరాలు అదే కీలకపాత్ర అని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డి.ఎస్.పి జి. వెంకటేశ్వర బాబు అన్నారు. వారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి తెలిపిన వివరాల ప్రకారం పట్టుకున్న ముఠాలోని మొదటి వ్యక్తి ఆవుల సంజీవ తండ్రి వెంకయ్య 37 సంవత్సరాలు, రెండవ వ్యక్తి నాగిళ్ల నాగరాజు తండ్రి రాములు వయసు 32 సంవత్సరాలు, మూడవ వ్యక్తి ఎడ్ల వెంకటమ్మ భర్త సోమయ్య వయసు 36, నాలుగవ వ్యక్తి ఎడ్ల పున్నమ్మ భర్త సోమయ్య వయసు 30, ఐదవ వ్యక్తి నాగిళ్ల దుర్గ భర్త నాగరాజు వయసు 28, ఆరవ వ్యక్తి గోపగాని రాజమ్మ భర్త ఎల్లయ్య వయసు 45 సంవత్సరాలు ఉన్న ఇరువురు మగ నలుగురు ఆడ నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరు దొంగిలించిన ప్రతిదీ పాత ఇనుప సామాను కొనుగోలు వ్యక్తి చింతల పుల్లారావు తండ్రి చిన్న వెంకయ్య వయసు 47 అనే వ్యక్తి షాపులో విక్రయించడం జరిగిందని అతని నుండి స్వాధీనం చేసుకున్న విగ్రహాలు హనుమంతుడివాహనం దాదాపు 40 కేజీలు అశ్వవాహనం దాదాపు 40 కేజీలు ఇతర వస్తువులు అమ్మిన వాటికి వచ్చిన నగదు 60 వేల రూపాయలు ఆటో ట్రాలీ మహేంద్ర ఆల్ఫా ప్లస్ వెహికల్ లు స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. గతంలో గుండెపుడి లో జరిగిన దొంగతనం తర్వాత ఆలయ నిర్వాహకులు చేసిన ఫిర్యాదుతో ఇటీవల మండలంలోని అమ్మపురం గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎత్తుకెళ్లిన విగ్రహాల దొంగతనం కేసులో మరియు మాటేడు గ్రామంలోని పురాతన దేవాలయంలో ఎత్తుకెళ్లిన విషయాలపై ఫిర్యాదు చేయగా మరియు సీసీ కెమెరాలు రికార్డు అయిన వాటిని పరిశీలించగా నిందితులు పట్టు పడడం జరిగిందని తెలిపారు. తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్యనారాయణ మరిపెడ సిఐ ఎల్ రాజు ల పర్యవేక్షణలో తొర్రూరు మరిపెడ దంతాలపల్లి ఎస్ హెచ్ ఓ లు కూచిపూడి జగదీష్, బాబా, రమేష్ బాబులు సిబ్బందితో కలిసి దొంగల ముఠాలు పట్టుకోవడంలో నిర్విరామంగా కృషి చేసిన వారిని డిఎస్పీ అభినందించి రివార్డులను అందించారు.

ప్రతి గ్రామంలోని ఆలయంలో ప్రతి గ్రామంలో అన్ని మండల కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటేనే రాళ్లతోపాటు దొంగతనాలను నియంత్రించవచ్చని అన్ని గ్రామాల సర్పంచులు ముఖ్య నాయకులు కలిసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ అగ్ర నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్

గజ్వేల్: 25 జనవరి2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో గురువారం నాడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా ప్రొఫెసర్ కోదండ రామ్, మీర్ అమీర్ అలీ ఖాన్ లు ఎంపికైనందుకు అభినందనలు తెలియజేస్తు కోదండరాంని, మీర్ అమీర్ అలీ ఖాన్ ని ప్రతిపాదించి నందున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీకి రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, వీరిని ఆమోదించినందుకు తెలంగాణ గవర్నర్ తమిళిసైకి కూడా ధన్యవాదాలు తెలిపారు.




తెలంగాణ వచ్చిన పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఉద్యమకారులకు సముచిత స్థానం గౌరవం లభించిందన్నారు. ఉద్యమాన్ని ఏకతాటిపై తెచ్చి ఎన్నో ఉద్యమాలు నడిపిన టీఎస్ జేఏసీ చైర్మన్ కోదండరామ్ ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది అలాగే ప్రజాస్వామ్యానికి నాలుగవ మూల స్తంభమైన పత్రికా రంగంలో ఎన్నో సేవలు అందించిన మీరు అమీర్ అలీఖాన్ కూడా ఎన్నుకోవడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కనబడుతుంది. కొన్ని పార్టీలు ఉద్యమ పార్టీలు అని చెప్పుకొని రాజకీయాలు చేసిన తప్ప ఉద్యమకారులకు గౌరవించని పార్టీలో ఓడిపోగానే మరోసారి తెలంగాణ నినాదం తెరపైకి తేవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ

**- తప్పనిసరిగా ఓటు హక్కునమోదు చేసుకోవాలి**

**- 14వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ**

**- పాల్గొన్న ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, డిఎస్పి శ్రీనివాసులు**




ఎల్లారెడ్డి జనవరి 25 ప్రజా కలం ప్రతినిధి : 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డిఓ ప్రభాకర్, డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైంది అన్నారు. ఎంతోమంది నేతల తలరాతను మార్చే ఆయుధం ఓటు హక్కు మాత్రమేనన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో పాల్గొని విధిగా తమ ఓటు వేయాలని వారు సూచించారు. ఓటు హక్కు అనేది సామాన్యుడికి బ్రహ్మాస్త్రం వంటిది అన్నారు. దానిని సద్వినియోగం చేసుకుంటేనే ప్రజల భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఓటు హక్కు ద్వారా తమకు నచ్చిన నేతలను ఎన్నుకునే అవకాశం ఉంటుంది అన్నారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ముందుగా విద్యార్థులు అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రధాన రహదారి మీదుగా బస్టాండ్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్లకార్డులు పట్టుకొని నినాదాలు రూపంలో ప్రజలకు తెలియజేశారు. అనంతరం గాంధీ చౌక్ లో అధికారులు అందరితో ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్ కుమార్, ఆర్ ఐ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, ఎంఈఓ ఏవిఎం వెంకటేశం, కౌన్సిలర్లు, స్థానిక ఎస్సై గణేష్, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి వికలాంగుల విభాగం అధ్యక్షులుగా కొల్లి నాగేశ్వరరావు.

**నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ,కేంద్రమంత్రి జీ కిషన్ రెడ్డి.**

హైదరాబాద్, జనవరి 25(ప్రజాకలం ప్రతినిధి):

గత మూడు శతాబ్దాలుగా వికలాంగుల హక్కుల కోసం పోరాటం చేస్తూ, ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించినా, గత ఐదు సంవత్సరాలుగా బీజేపీకి అనుబంధంగా పనిచేస్తున్న అఖిలభారత వికలాంగుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ను ఈరోజు బిజెపి వికలాంగుల విభాగం



అధ్యక్షులుగా జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గారు చేపడుతున్న వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి చేరావేసే విధంగా వారికి వారధిగా నిలవాలని కొల్లి నాగేశ్వరరావు ను కోరారు. ఈ సందర్భంగా కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వికలాంగులకు సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా కృషి చేస్తానని,రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులందర్నీ ఐక్యపరిచి, వారి హక్కుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాసం వికలాంగుల సంఘాల సలహారాలు క్రోసూరి సుబ్బారావు, ఎడవల్లి సురేష్ బాబు,సాంబశివరావు, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు


# విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకూడదు

**- ప్రేరణ కార్యక్రమంలో ఎంఈఓ ఏవీఎం వెంకటేశం**

ఎల్లారెడ్డి జనవరి 25 ప్రజా కలం ప్రతినిధి : విద్యార్థులు ముందుగా పరీక్షలు అంటే భయాందోళనకు గురికా వద్దని, ప్రశాంతంగా రాయాలని ఎల్లారెడ్డి ఎంఈఓ ఏవిఎం వెంకటేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా



పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పరీక్షల పట్ల ఉన్న భయాన్ని ముందుగా విద్యార్థులు తొలగించుకోవాలన్నారు. అనంతరం ప్రశాంతమైన మనసుతో పరీక్షలకు సంసిద్ధత కావాలన్నారు. పరీక్షలు ఏ విధంగా రాస్తే మంచి మార్కులు వస్తాయో ఆయన విపులంగా వివరించారు. అలాగే విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్య సమస్యల పరిష్కారం గురించి కూడా ఆయన అవగాహన కల్పించారు. రానున్న పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతాన్ని పొంది అటు పాఠశాల ఉపాధ్యాయులకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత: రావుల

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడు చేతిలో పాశుపాతస్త్రం అని గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా న్యాయ సేవధికార సంస్థ సీనియర్ పారా లీగల్ వాలంటీర్, మేడ్చల్ జిల్లా ఎన్నికల నిఘా వేదిక కన్వీనర్ మధుబాబు చికిలే ఆధ్వర్యంలో గాజుల రామారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడుతూ...ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్య విలువలు తెలుసుకోవాలన్నారు.

తాను కార్పొరేటర్ అయ్యాను అంటే బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అన్నారు. మధుబాబు చికిలే మాట్లాడుతూ... అవగాహన, ఆలోచన అనేవి విద్యార్థి దశ నుండే అలవారచుకోవాలి. అలాగే నాకెందుకని కాకుండా నేను సైతం అనే భావనతో విద్యార్థులు మెలగాలి అన్నారు.

పాఠశాల ఇంచార్జి కుసుమలత మాట్లాడుతూ... ఓటర్ దినోత్సవం అనేది జనవరి 24న ఎన్నికల కమిషన్ 1950 ఏర్పాటు చేయబడింది కాబట్టి జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకుంటుమన్నారు. కార్యక్రమంలో డివిజన్ భారస ప్రధాన కార్యదర్శి నవాబ్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి: సిపిఐ రాష్ట్ర నాయకులు యేసురత్నం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

జగద్గిరిగుట్ట చాకలి ఐలమ్మ చౌరస్తాలో నిత్యం వేల మంది ఆరోడ్డుపై ప్రయాణిస్తున్నారు. చౌరస్తా ఎప్పటికీ ట్రాఫిక్ జామ్ అయ్యి కనీసం చదువుకునే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్ళేవారు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అట్టి చౌరస్తాలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను వేరే అనువైన చోటుకు మార్చి రోడ్డు వెడల్పు చేసి ట్రాఫిక్ సిగ్నల్ ను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని, 126 డివిజన్లో జగద్గిరిగుట్ట బస్టాండు, ఇరుకుగా ఉన్న అన్ని రోడ్లను వెడల్పు చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఇంజనీర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.



ఈకార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాస్ , ఏ.ఐ.టి.యు.సి మండల అధ్యక్షులు ఉజ్జిని హరినాథ్ రావు, మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు దుదిగే రాములు, సి.పి.ఐ నాయకులు సహదేవరెడ్డి, ఇమామ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కారు, బైక్ ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డి జనవరి 25 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని జీవదాన్ హాస్పిటల్ వద్ద కామారెడ్డి-ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై గురువారం ఉదయం ఎదురెదురుగా వస్తున్న బైక్, కారు రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఎల్లారెడ్డి వైపు నుండి కామారెడ్డి వైపు బైక్ పై వెళ్తున్న సదరు వ్యక్తి ఎదురుగా కామారెడ్డి వైపు నుండి ఎల్లారెడ్డికి వస్తున్న కారును వేగంగా ఢీ కొట్టాడు. దీంతో కారు కారుతో పాటు బైక్ కూడా తీవ్రంగా ధ్వంసమయ్యాయి. వెంటనే స్థానికులు తీవ్ర గాయాల పాలైన సదరు బైక్ యజమానిని అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. కాగా కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. అయితే బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి వెంట కోతులు పడడంతోనే సదరు వ్యక్తి బైక్ను అతివేగంగా తోలాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ క్రమంలోనే ప్రమాదం చోటుచేసుకుందన్నారు.




# ఇటుక బట్టీల్లో బడి బయటి పిల్లలపై సర్వే

**పెద్దగూడెంలోని ఇటుక బట్టీల ఆవరణలో నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు**

భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)

ఇటుక బట్టీల్లో బడిబయటి పిల్లల సర్వేలో భాగంగా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారుల బృందం మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలోని ఇటుక బట్టీలను గురువారం సందర్శించి పరిశీలించారు. సర్వేలో 5 పాఠశాలల్లో 126 మందిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

పనికేంద్రంలోని పాఠశాలను సందర్శించి తగు సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమంలో జూలూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, కృష్ణ పాల్గొన్నారు.



# పోర్టుపై దుష్ప్రచారాలు చేస్తున్న సోమిరెడ్డి

## దమ్ముంటే రాజకీయ పరంగా నన్ను ఎదుర్కో అంటున్న కాకాని



కృష్ణపట్నం (ప్రజా కలం) ప్రతినిధి , జనవరి, 24

నెల్లూరు లోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ పట్నం పోర్టుకు సంబందించి వస్తున్న వూహాగానాలపై స్పష్టత ఇచ్చేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశా రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలోనీ కృష్ణ పట్నం పోర్టు మూత పడి బోతోంది,కొన్ని టెర్మినల్ లు మూసి వేశారు,ఉద్యోగులును తొలగించారు అని దుష్ప్రచారం చేస్తున్నారు అవన్నీ అవాస్తవాలు. పోర్ట్ యాజమాన్యం తో నేను సంప్రదించా వారు ఇచ్చిన సమాచారం మేరకు పోర్టు లో నెల నెలా వ్యాపారం అభివృద్ధి చెందుతుంది,ఉద్యోగ అవకాశాలు ఎక్కడా తగ్గడం లేదు,ప్రభుత్వానికి రెగ్యులర్ గా పన్నుకు చెల్లిస్తున్నం గత సంవత్సరం పోర్టుకు కార్గో ల ద్వారా 72 కోట్ల రూపాయల పన్నులు వస్తె ఈ సంవత్సరం 80 కోట్ల రూపాయలు పన్నులు రూపం లో వచ్చాయి. రాజకీయం గా నన్ను ఎదుర్కోలేక సోమిరెడ్డి ఈ విధంగా కృష్ణ పట్నం పోర్టు పై దుష్ప్రచారం చేస్తున్నారు, రాబోవు ఎన్నికల్లో సోమిరెడ్డి పై నేనే పోటీ చేస్తా సోమిరెడ్డి పై మళ్ళీ గెలుస్తా... సోమిరెడ్డి లాంటి వారు కృష్ణ పట్నం పోర్టు పై చేస్తున్న ఆరోపణలు అన్నీ దుష్ప్రచారాలే.... కృష్ణా పట్నం పోర్టు లో టెర్మినల్ తరలించినా,ఉద్యోగాలు తీసివేసినా,పోర్టు లో స్థానికులు కు ప్రాధాన్యత లేకున్నా,పోర్టు మూసే పరిస్థితి వచ్చినా అధికార పార్టీకి చెందిన నేనే పోర్టు ముందర కూర్చుని నిరసన చేస్తా,స్థానికం గా నా నియోజక వర్గం ప్రజల సంక్షేమ నాకు ముఖ్యం సోమిరెడ్డి కేవలం డబ్బులు కోసం ఎన్నో సార్లు కృష్ణ పట్నం పోర్టు యాజమాన్యాన్ని ఎన్నో సార్లు బెదిరించారు అని మంత్రి కాకాణి విమర్శించారు.

## రేణిగుంట,విమానాశ్రయంలో సీఎంకు, పుష్పగుచ్ఛం

### జగన్మోహన్ రెడ్డి కి స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు

రేణిగుంట (ప్రజా కలం) ప్రతినిధి తిరుపతి జిల్లా జనవరి,,25, రేణిగుంట విమానాశ్రయంలో పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేయండి బియ్యపు, కిలివేటి, కామిరెడ్డిలకు సీయం జగన్ సూచనలి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్



రెడ్డి, కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డీలకు సూచించారు. బుధవారం తిరుపతి పర్యటనకు వచ్చిన సందర్బంగా రేణిగుంట విమానాశ్రయంలో వారు సీయం జగన్ కు పుష్పగుచ్చం అందజేశారు. అందరిని ఎలాంటి వర్గవిభేదాలు లేకుండా సమన్వయం చేసుకుని కష్టపడి పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకెళ్లాలని వారికి సీయం జగన్ తెలిపారు. ఈ సందర్భంగా కామిరెడ్డి మాట్లాడుతూ మిమల్ని మళ్ళీ సీయంను చేయడమే లక్ష్యంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి, కిలివేటి సంజీవయ్యలతో కలసి శక్తివంచన లేకుండా పనిచేస్తామని సీయం జగన్ కు హామీ ఇచ్చారు. అనంతరం సత్యన్న సేవలను వినియోగించుకోవాలని ఇద్దరు ఎమ్మెల్యేలకు సీయం జగన్ సూచించారు.

## చంద్రబాబు నాయుడు చేపట్టిన జయహెూ బీసీ కార్యక్రమం

### ఎంతో ఆర్భాటంగా కదిలిన వచ్చిన, ఆరుగు,టిడిపి నాయకులు

చిట్టమూరు (ప్రజా కలం) ప్రతినిధి,జనవరి,25 తిరుపతి జిల్లా గూడూరు



నియోజకవర్గ చిట్టమూరు మండలపార్టీ కార్యాలయంలో జరగబోయే సమావేశానికి బయలుదేరిన ఆరూరుటిడిపినాయకులు .....రాష్ట్ర ప్రభుత్వం BC లకు చేసిన అన్యాయలపై. జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన జయహెూ BC సదస్సుసందర్భంగా. పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా. మాజీ శాసన సభ్యులు,పాశిం సునీల్ కుమార్ అధ్యక్షతన. మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమావేశం.

## అప్పన్న సన్నిధిలో సత్య ప్రభాకర్

విశాఖ సింహాచలం, జనవరి 25, (ప్రజా కలం). సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖ ముఖ్య కార్యదర్శి సత్య



ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. ముందుగా వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస మూర్తి సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారి స్వర్ణ పుష్పార్చన లో పాల్గొని స్వామివారి దర్శనమనంతరం కప్పస్తంభం ఆలింగనం, బేడ మండపం ప్రదక్షణ తదుపరి వేద ఆశీర్వచనము అనంతరము స్వామివారి ప్రసాదాలను ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి భ్రమరాంబ స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీరాముని జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రం పునరస్కరించుకొని శ్రీరామ షడక్షరి మరియు సంక్షిప్త రామాయణ పారాయణం హెూమంలో పాల్గొన్నారు.




# మన ఓటే మన ఆయుధం

## ఓటు హక్కు వినియోగించు భవిష్యత్ నిర్ధారించు బెహరా లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

నరవ, జనవరి 25, (ప్రజా కలం).. చైనా, జపాన్, అమెరికా వంటి దేశాల్లో అరవై ఏళ్లకు పైబడినవారు అధికంగా ఉంటే మన భారత్ లో ఇరవై నుండి నలభై ఏళ్ల లోపు వారు అధికంగా ఉండటం గొప్ప విషయమని దీనికి ప్రధాన కారణం ప్రతీ ఒక్కరు ఓటు హక్కు కలిగి దాన్ని వినియోగించుకోవడమేనని బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. బెహరా చైతన్య అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వికసిత భారత్ లో భాగంగా బీజేవైఎం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం వారి అధ్వర్యంలో బెహరా కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పొందటం, వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఎండి డా. బెహరా చైతన్య పాల్గొని మాట్లాడారు. ముందుగా జాతీయ గీతాలాపనతో కార్య క్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఈ రోజున ఓటు హక్కుపైనా, ప్రజా స్వామ్య వ్యవస్థపైనా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగాహెూకేంద్ర ప్రభుత్వం ఈ కార్య క్రమాన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా ఐదు వేల ప్రదేశాల్లో యాభై లక్షలమంది కొత్త ఓటర్లు, ఏపీ వ్యాప్తంగా 120 ప్రదేశాల్లో 1.2 లక్షలమంది నూతన ఓటర్లతో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ సంధర్భంగా ఓటు హక్కు వినియోగం పై వర్చువల్ విధానంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసంగాన్ని ప్రదర్శించారు. ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రశ్నించే హక్కును పొందగలుగుతామని అలాగే ఓటు హక్కు వినియోగం ద్వారా దేశానికి మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న నాయకుణ్ణి ఎన్నుకొగలమని దీని ద్వారా భారత్ అభివృద్ధి పదంలో ముందుకు వెళ్తుందని నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపల్ డా. హిందుమతి అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని మన ఓటే మన హక్కని ఓటు హక్కు వినియోగించడం ద్వారా మన భవిష్యత్ ఆధారపడుతుందని కావున ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య అన్నారు. కార్య క్రమంలో బిజేవైఎం స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ మరియు అనకాపల్లి ఇంఛార్జ్ సత్య నరసింహ రాజు, సిటీ వైస్ ప్రెసిడెంట్ విమలేష్ జైన్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కామేశ్వర్ కుమార్, కామేశ్వర రావు, కళాశాలల అధ్యాపకులు అనూష ప్రియ, నీరజ, సంతోషి, వరలక్ష్మీ దివ్య, వాసవి, శ్రద్ధ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఉచితంగా లేదా నామమాత్రపు

# ధరకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### జాయింట్ కలెక్టర్ కు వినతి ఇచ్చిన జర్నలిస్టు సంఘాలు



విశాఖ, జనవరి 25, (ప్రజా కలం).. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జీవో 535 లోని 60 : 40 నిష్పత్తి బట్టి ధర నిర్ణయాన్ని సవరించి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉచితంగా లేదా నామ మాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ కు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధి బృందం వినతి పత్రాన్ని అందజేశారు. విశాఖ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తొలి ప్రాధాన్యత ఇచ్చిన తరువాతే స్టేట్ హెడ్ క్వార్టర్ లో పనిచేస్తున్న వారిని పరిశీలించాలని కోరారు. ఈ ఏడాది(2023)లో ప్రెస్ అక్రిడేషన్ లేనప్పటికీ గతంలో కలిగి ఉంటే వారికి స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కరోనాతోనూ, ఆ తర్వాత మరణించిన జర్నలిస్టుల తరపున వారి కుటుంబాలకు కూడా స్థలాలు కేటాయించాలని పేర్కొన్నారు. విశాఖ ఉమ్మడి జిల్లాలో స్థానికులై గతసారి విశాఖలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి సర్దుబాటులో భాగంగా 2023లో పాడేరు, అనకాపల్లి జిల్లాలలో ప్రెస్ అక్రిడేషన్ కలిగి ఉంటే వారికీ విశాఖ జిల్లాలో స్థలాలు కేటాయించాలన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఇళ్ల స్థలాల కేటాయింపుకు ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. విశాఖ జిల్లా వారికి తొలి ప్రాధాన్యత ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో,లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎన్ ఏ) అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె. చంద్రమోహన్ , ఎల్ ఎన్ ఏ కోశాధికారి ఆర్.అబ్బాస్, ప్రతినిధులు బందరు శివప్రసాద్, బి. ఏ .నాయుడు,ఏపీజేయూ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వి.శ్రీధర్, ఎం శ్రీహరి, ఎస్.మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవోకి వినతి పత్రాన్ని అందజేశారు.

## నేను విన్నాను నేను ఉన్నాను అనే పదానికి అర్ధం తెలిపిన జగన్ అన్న

### మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి చేతుల, మీదుగా జగనన్న,ఆసరా నాలుగో విడత

ముత్తుకూరు (ప్రజా కలం) ప్రతినిధి జనవరి 25,, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ముత్తుకూరు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం లో



వైయస్సార్ ఆసరా నాలుగో విడత పంపిణీ సందర్భంగా ఏర్పాటైన్ సభలో మంత్రి మాట్లాడుతూరాష్ట్రంలో 7,98,395 స్వయం సహాయక సంఘాలకు 4 విడతల్లో సుమారు 26 కోట్ల రూపాయలు జమ చేసామని వెల్లడి.జిల్లాలో 34,443 యస్.హెచ్.జి గ్రూపులకు 1.75 కోట్ల రూపాయలు జమ సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 యస్.హెచ్.జి గ్రూపులకు సుమారు 122 కోట్లు జమ చేసామని వివరించిన మంత్రి కాకాణి. ముత్తుకూరు మండలంలో 790 యస్. హెచ్. జి.గ్రూపులకు 22.93 కోట్ల రూపాయలు జమ చేశామన్న మంత్రి

## ఓటుయొక్కప్రాధాన్యతను వివరించిన తహసిదార్

### ఓటర్ల దినోత్సవం ని ఓటర్లను ఘనంగాసన్మానించిన, తహసిల్దార్,ఎన్ ,వి,నరసింహావు

వాకాడు (ప్రజా కలం) ప్రతినిధి జనవరి 25 తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం వాకాడు మండల సీనియర్ ఓటర్లకు మన సన్మానం.వాకాడు:



గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, మండల కేంద్రంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో స్థానిక సీనియర్ ఓటర్లకు తాసిల్దార్ ఎన్ వి నరసింహామూర్తి ఘనంగా సన్మానించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఓటు యొక్క ప్రాధాన్యత గూర్చి తాసిల్దార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్,ఎంఈఓ,గురుకుల కళాశాల ప్రిన్సిపాల్,వీఆర్వో, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు వెళ్లే దారిలో అండర్ పాస్ కావాలని నిరసన

పెళ్లకూరులి( ప్రజాకాలం ) ప్రతినిధి జనవరి 24

పెళ్లకూరు మండలం పెసల గుర్రప్ప తోట వద్ద 71వ జాతీయ రహదారిపై ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, పాలచ్చురు సర్పంచ్ పెళ్లూరు షర్మిల రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, మద్దాల కీర్తిరెడ్డి, దువ్వూరు సతీష్ రెడ్డి, గుండాల సురేష్ రెడ్డి, టీడీపీనాయకులుమాడుపూరు మురళీనాయుడుతో పాటు 20 గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు బైటాయించి నిరసన తెలియజేశారు. నాయుడుపేట నుంచి రేణిగుంట వరకు 71 వ జాతీయ రహదారిని సిక్స్ లైన్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో రహదారికి వెంబడి వెళ్లే గ్రామాలకు దారి లేకుండా పోవడంతో అండర్ పాస్ ఏర్పాటు చేయాలంటూ ప్లే కార్డ్స్ తో నినాదాలు చేస్తూ... వైసీపీ, టీడీపీ నేతలు, గ్రామస్తులు నిరసన తెలియజేశారు. అండర్ పాస్ ఏర్పాటు చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను కలిసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి కూడా తీసుకువెళ్లామన్నారు. న్యాయం జరగకపోయినా ఎడల న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## మేరిగ మురళీధర్ కి ఘన స్వాగతంకోటవైసీపీశ్రేణులు

### శ్యాం ప్రసాద్ రెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో మేరిగమురళీధర్ కి గజమాలతో ఘన స్వాగతం

కోట (ప్రజా కలం) ప్రతినిధి

జనవరి 25,, తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోట మండలంలో జరిగిన వైసీపీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి, శాసనమండలి సభ్యులు



మేరిగ మురళీధర్ ని, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ని, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ రెడ్డి ని భారీ గజమాలతో సత్కరించిన కేశవరం గ్రామ పంచాయితీ వైసీపీ సర్పంచ్ శ్రీరామ్ గురుస్వామి , మాజీ చిట్టేడు సొసైటీ చైర్మన్ ఉలవకాయల ప్రసాద్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్టేడు మాజీ సర్పంచ్ ఈగ రఘురామయ్య మరియు చిట్టేడు, కేశవరం పంచాయతీ వైసీపీ కార్యకర్తలు, అభిమానులు.

# కరేబియన్ ద్వీపంలో ప్రియాంక పోరాటం!

హాలీవుడ్ లో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కెరీర్ దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. ఆ మధ్య 'సీటాడెల్' అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సిరీస్ మాత్రం పీసికి కలిసిరాలేదు. సీటాడెల్ కోసం అమ్మడు ఎంతో శ్రమించింది గానీ...ఫలితం మాత్రం తీవ్ర నిరాశనే మిగిల్చింది. అయినా సరే పీసీ జోరు ఏమాత్రం తగ్గలేదు. కొత్త చిత్రాలు అందుకో వడంలో ముందు వరుసలోనే కనిపిస్తోంది. తాజాగా రస్సో బ్రదర్స్ నిర్మిస్తోన్న చిత్రంలోనూ ఛాన్స్ అందుకుంది. పీరియాడికల్ డ్రామా 'ది బ్లఫ్' లో అమ్మడు భాగమవుతున్నట్లు తెలుస్తోంది. ఫ్రాంక్ ఇ ఫ్లవర్స్ దర్శక త్వంలో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ లో 'అవతార్'..'గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ' ఫేం జోయా సల్డానా స్థానంలో ప్రియాంక చోప్రాని ఎంపిక చేయడం విశేషం. చాలా మంది ఇంగ్లీష్ భామల పేర్లను పరిశీలించి నప్పటికీ..కొంత మందిపై టెస్ట్ షూట్ కూడా నిర్వహించినప్పటికీ ఆ పాత్రకి పీసీ అయితేనే న్యాయం చేస్తుందని మేకర్స్ ఆమెని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. 1800 లో కరేబియన్ ద్వీపంలో జీవించే ఒక మహిళ తన కుటుంబాన్ని ..గ్రామాన్ని క్రూరమైన దాడుల నుంచి ఎలా కాపాడింది అనే అంశం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ సినిమాలో తన గతం ఏంటి? ఆమె అంత మొరటుగా ఉండటానికి కారణం ఏంటి? వంటి అంశాలు సినిమాలో చర్చించబో తున్నారు. జూన్ లో ఈ చిత్రాన్ని సెట్స్ పైకి తీసుళ్లనున్నారు. దీన్ని బట్టీ పీసీ చాలా పెద్ద సాహసోపే తమైన పాత్రలోనే నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకూ అమ్మడు ఇలాంటి సాహసాలు చేసింది లేదు. రొమాంటిక్ యాక్షన్ జానర్ చిత్రాల్లోనే నటిం చింది. కానీ ఇప్పుడు కరేబియన్ దీవుల్లో కృరమైన పాత్రల మధ్య తనని తాను ఎలా కాపాడుకుంది? అన్న ది హైలైట్ కాబోతుంది. ఈ సిరీస్ కి ఇండియాలో భారీ క్రేజ్ ఉ ంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




# చరణ్ సినిమాల సంగతి తేలేది ఆ రోజే!



టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరూ ప్రస్తుతం భారీ పాన్ ఇండియా చిత్రాలను చేస్తూ తమ రేంజ్‌ను మరింతగా పెంచుకునే పనిలో ఉన్నారు. ఇప్పటికే పలువురు హీరోలు గ్లోబల్ స్టార్లుగా కూడా పేరు తెచ్చుకున్నారు. అలాంటి వారిలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఒకరు. ఫుల్ ఫామ్‌లో ఉన్న చరణ్.. ఆర్ఆర్ఆర్ చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సొంతం చేసుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న రామ్ చరణ్ ప్రస్తుతం లెజెండరీ డైరెక్టర్ శంకర్‌తో గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో ప్రారంభమైనా.. మధ్యలో బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం హైదరాబాద్ లో షూటింగ్ జరుగుతున్న ఈ మూవీకి సంబంధించిన టీజర్ ను కూడా కనీసం ఇప్పటి వరకు రిలీజ్ చేయలేదు మేకర్స్. మరోవైపు, ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సానా దర్శకత్వంలో రామ్ చరణ్ ఓ పాన్ ఇండియా సినిమా చేయనున్నారు. ఆల్రెడీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ కంప్లీట్ అయ్యింది. హీరో డేట్స్ కోసం దర్శకుడు వెయిట్ చేస్తున్నారు. మార్చి రెండో వారం తర్వాత లేదంటే ఏప్రిల్ మొదటి వారంలో సెట్స్ మీదకు తీసుకు వెళ్లాలని డిసైడ్ అయ్యారట. అయితే రామ్ చరణ్.. మార్చి 27వ తేదీన తన బర్త్ డే జరుపుకోనున్నారు. ఆ రోజు మెగా అభిమానులకు డబుల్ బొనాంజా ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ రెండు చిత్రాల అప్డేట్లను మేకర్స్ ఆరోజే ఇవ్వనున్నారట. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్ తోపాటు బుచ్చిబాబు మూవీ లాంఛింగ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నారట. ఎప్పటి నుంచో చరణ్ చిత్రాల అప్డేట్ల కోసం వెయిట్ చేస్తున్న ఫ్యాన్స్ కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నారట. గేమ్ చేంజర్ మేకర్స్.. గ్లింప్స్ కూడా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తుండగా.. ఆర్ సీ16 మేకర్స్ సినిమా టైటిల్ తోపాటు ఫస్ట్ లుక్ ను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారట. గేమ్ చేంజర్ మూవీలో కియారా అద్వాణీ హీరోయిన్‌గా చేస్తోంది. శ్రీకాంత్, జయరాం, అంజలి, రాజీవ్ కనకాల తదితరులు కీలక పాత్రలు చేస్తున్నారు.

# టాప్ సీక్రెట్ లీక్ చేసిన మృణాల్!

బలమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించడం అంత ఈజీ కాదు. అలా సాధ్యమ వ్వాలంటే? పాత్రల పట్ల తనకంటూ ఓ అవగాహన ఉండాలి. ఎలాంటి పాత్రల్ని ప్రేక్షకుల్ని స్వాగతి స్తారో..వాళ్ల పల్స్ ని పట్టుకుని సినిమాలు చేయాలి. ఈ ప్రోసస్ లో చాలా సమయం పట్టడానికి అవకాశం ఉంటుంది. అందుకు ఓపిక సహనం కావాలి. కేవలం పారితోషికం కమిట్ మెంట్ ఇవ్వడం కాదు...ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేలా కమిట్ మెంట్ ఇవ్వాలి అన్నది మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ నినాదం. అందుకే 'సీతారామంతో' సీతమ్మగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థానాన్ని సంపాదించింది. అటుపై 'హాయ్ నాన్న'లో సైతం అంతే బలమైన పాత్ర పోషించి నటిగా సత్తా చాటింది. ఈ రెండు సినిమాలు మృణాల్ కి ఎంత గొప్ప పేరు తెచ్చిపెట్టాయో చెప్పాల్సిన పనిలేదు. పూర్తి స్థాయిలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటించడంతోనే ఇది సాధ్యమైంది. అందరి నాయికల్లా కాకుండా తనకంటూ ఓ బ్రాండ్ ఐడెంటిటీ క్రియేట్ అయిందంటే? కారణం తనలో ఆయూనిక్ క్వాలిటీ అనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి ఇదంతా ఎలా సాధ్యమైంది? అంటూ అమ్మడు ఆ గుట్టు కూడా విప్పేసింది. నటిగా మ్యాకప్ వేసుకున్నప్పటి నుంచి నా లక్ష్యం ఒక్కటే. మృణాల్ గా ప్రేక్షకులు నన్ను గుర్తు పెట్టుకున్నా నా పాత్రలతో వాళ్ల మదిపై చెరగని ముద్ర వేయాలి అనుకున్నా. నా కథలు..పాత్రల ఎంపికలో స్పూర్తినిచ్చేది అదే. ఓసారి సీతగా పేరు తెచ్చుకుంటే తదుపరి సినిమాలో ఆ పాత్రని మరిపించే పాత్రలో నటించాలని బలంగా అనుకుంటా. అలాంటి కథని పాత్రని వెతికి పట్టుకోవడం కోసం ఎంతో సహనంతోనూ ఎదురుచూస్తుంటా. తొందర పడి ఏది పడితే అది చేసి తప్పుచేయాలని అస్సలు అనుకోను. ఎన్ని చిత్రాలు చేసాను అని నెంబర్ కంటే? ఎన్ని గొప్ప పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించాను అన్నదే నాకు ముఖ్యం అని అంది. ప్రస్తుతం మృణాల్ హీరోయిన్ గా విజయ్ దేవరకొండ సినిమాలో నటిస్తోంది. 'ఫ్యామిలీ స్టార్' టైటిల్ తో ఈ చిత్రాన్ని పరశురాం తెరకెక్కిస్తున్నాడు. ఈయన సినిమాల్లోనూ హీరోయిన్ పాత్రలు అంతే బలంగా ఉంటాయి అన్నది తెలిసిందే.



# అందాల బొమ్మ ఈ ముద్దుగుమ్మ



మహేష్ బాబు, సుకుమార్ కాంబోలో దాదాపు పదేళ్ల క్రితం వచ్చిన '1 నేనొక్కడినే' సినిమాతో సినిమా ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఈ అమ్మడు తెలుగు లో క్రేజీ మూవీతో ఎంట్రీ ఇచ్చినా కూడా కమర్షియల్ గా మాత్రం పెద్దగా సక్సెస్ ను దక్కించుకోలేక పోయింది. హీరోయిన్ గా సౌత్ లో ఆఫర్లు రాని సమయంలో బాలీవుడ్ లో ప్రయత్నాలు చేసింది. అక్కడ అదృష్టం కలిసి వచ్చింది. ఆఫర్లు రావడం తో పాటు హిట్స్ కూడా పడ్డాయి. దాంతో వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో ఈ అమ్మడు నటిస్తూ దూసుకు పోతుంది. తాజాగా ఆదిపురుష్ లో జానకి పాత్రతో మెప్పించిన విషయం తెల్సిందే. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ చాలా సార్లు ఈమె షేర్ చేసిన ఫోటోలతో నిరూపితం అయ్యింది. అందమైన ముద్దుగుమ్మ మరోసారి తన అందాలతో మెప్పించింది. ఈ క్యూట్ మినీ డ్రెస్ ను ధరించిన కృతి సనన్ ఫీలింగ్ లైక్ డాల్ అంటూ కామెంట్ పోస్ట్ చేసి షేర్ చేసింది. నిజంగానే బొమ్మ మాదిరిగా చాలా అందంగా ఉందంటూ ఈమెను గురించి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మరోసారి కృతి సనన్ సందడి చేస్తోంది.

# ఆ సినిమాలో నేను లేను



హీరోయిన్స్ ఈ మధ్య కాలంలో కాస్త ఫేమ్ అవ్వగానే బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించడం మరియు షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళ్లడం సర్వసాధారణంగా చూస్తూనే ఉంటాం. మాల్స్ ఓపెనింగ్ కు వెళ్లిన సమయంలో వారు కొన్ని సార్లు అసాధారణ సంఘటనలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. జనాలు ఎక్కువగా రావడంతో ఇబ్బంది పడ్డ హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఇక ఆ సమయంలో తమ పట్ల కొందరు అసభ్యంగా ప్రవర్తించడం కూడా జరుగుతుంది. కాస్త అటు ఇటుగా ఉప్పెన హీరోయిన్ కృతి శెట్టి కి కూడా అలాంటి ఒక సంఘటన ఎదురవ్వడం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. . కృతి శెట్టి ఇటీవల ఒక మాల్ ఓపెనింగ్ కు వెళ్లింది. అక్కడ ఒక అభిమాని మీ యొక్క స్కంద మూవీ చాలా బాగుంది అన్నాడు. అయితే అందులో కృతి శెట్టి నటించలేదు. దానికి కృతి నుంచి పెద్దగా రియాక్షన్ ఏమీ రాలేదు. కానీ ఆ సినిమాలో నేను లేను అని మాత్రం సమాధానం వచ్చింది. అడిగిన వ్యక్తి రామ్ తో ఆమె కలిసి నటించిన మరో సినిమా ది వారియర్ గురించి మాట్లాడి ఉంటాడు. పొరపాటున స్కంద అని ఉంటాడు అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ సమయంలో కృతి శెట్టి ఎక్కువగా స్పందించకుండా సింపుల్ గా తాను ఆ సినిమాలో లేను అని చెప్పడం జరిగింది. మరే హీరోయిన్ అయినా ఆ విషయంలో మరో విధంగా స్పందించే వారు.. కచ్చితంగా సోషల్ మీడియాలో అదో ఇష్యూగా మారి ఉండేది. కానీ కృతి శెట్టి మాత్రం నవ్వుతూ స్కంద సినిమా లో నేను లేను అనేసింది అంటూ బేబమ్మ అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

# జిల్లా పరిషత్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిన సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి

కడ్తాల్, రంగారెడ్డి, జనవరి 25, (ప్రజా కలం )

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ విద్యార్థులకు ఆటల



పోటీలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కడ్తాల్ లో జరుగుతున్న క్రీడలను ఉత్సాహంగా ప్రోత్సహించిన స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి పాఠశాలలో క్రికెట్, వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రీడలు అవసరమని తెలిపిన సర్పంచ్. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లయ్య, జంగయ్య, శరత్చంద్ర మరియు పిఈటి చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బూత్ లెవెల్ సమావేశానికి తరలివెళ్లిన కడ్తాల్ మండల బూత్ లెవెల్ ఏజెంట్లు

కడ్తాల్, రంగారెడ్డి, జనవరి 25, (ప్రజా కలం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మరియు ముఖ్య అతిథిలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గార్ల అధ్వర్యంలో హైదరాబాదులోని ఎల్బీ



స్టేడియంలో జరిగిన బూతు స్థాయి ఏజెంట్ల సమావేశ కార్యక్రమానికి కడ్తాల్ మండల బూత్ లెవెల్ ఏజెంట్లు తరలివెళ్లడం జరిగింది. తరిలివెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా, క్యామ రాజేష్ , భానుకిరణ్, మధు, అజీజ్ బాబా, శివకుమార్, రమేష్ గౌడ్, సంతోష్, రవికుమార్, మల్లేష్, యాదయ్య, సత్యం, శ్రీనివాస్, సికిందర్, బాలరాజు, సురేందర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో తుక్కుగూడ మున్సిపాలిటీ

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం, జనవరి 25, (ప్రజా కలం) తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి చేయడంగా లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల నాలుగో వార్డులో మున్సిపల్ చైర్మన్ స్థానిక కౌన్సిలర్ వై శివకుమార్ గౌడ్ తో పది లక్షల రూపాయలతో సిసి రోడ్లు ప్రారంభించామని చైర్మన్ తెలిపారు. అదేవిధంగా రెండో వార్డులు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ బోద యాదగిరి రెడ్డి, రావిరాల గ్రామస్తులు లింగం నరసింహ, గున్నాల రవి, ఉప్పునూతల బాలయ్య, కురుమ బాబు, లింగం బిక్షపతి , పొలమోని సుయోధను , పొలమోని మహేందర్, అంబోజీ శ్రీకాంత్ యాదవ్, ఉప్పునూతల అనిల్, పాల్వాయి నవీన్, బుట్టి శివ రాజు, కందిరీగల శ్రీకాంత్, ఉప్పునూతల సురేష్, స్థానిక మహిళలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేద కుటుంబం ఇంటి కలను సాకారం చేసిన రాధా కృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ జర్పుల దశరథ్ నాయక్



మహేశ్వరం, జనవరి 25,(ప్రజా కలం)

కడ్తాల్ మండలం గాన్గుమార్ల తాండా గ్రామపంచాయతీ కాన్గు బావి తాండా కు చెందిన కొర్ర రవికి ఇల్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రాధా కృష్ణ చారిటబుల్ ట్రస్టు సహకారం తో ఉప సర్పంచ్ శారద పాండు నాయక్ ప్రోత్సాహంతో ఈ రోజు ఇల్లు నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశం చేయించిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి...జెడ్పీటీసీ మాట్లాడుతూ మండలం లోని నిరుపేదలకు ఎల్లవేళలా మా ట్రస్ట్ నుండి సేవలు అందిస్తామని అదేవిధంగా మండలంలో ఏ ఒక్కరూ చనిపోయిన 5000, నిత్య అన్నదాన కార్యక్రమం,నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం, యువతకు క్రీడా కిట్లు,వృద్దులకు, దుప్పట్లు పంపిణీ ,వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.ఒక పేద వాని బాధ పేదొడికే తెలుసు. నిరుపేద కుటుంబంలో పుట్టి అనేక ఇబ్బందులకు గురి అయి ఎన్నో ఆటంకాలను అధిగమించి ఈ రోజు పేదవారికి సేవ చేయాలనే మంచి సంకల్పం తో ఈ ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జగిందన్నారు రాబోవు కాలంలో పేదవారి శ్రేయస్సు గురించి మరెన్నో కార్య క్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఈ కార్య క్రమం లో స్థానిక సర్పంచ్ హంస మోత్య నాయక్, ఉపసర్పంచ్ శారద పాండు గ్రామ అధ్యక్షులు పాండు నాయక్, నాయకులు చందర్ రాజు రవి కిషన్ నాయక్,యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్ల నమో నవ్ మత్ దాత సమ్మేళనం

## -రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు యదీష్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం దేవేందర్

మహేశ్వరం, జనవరి 25, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు యాదీష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలం కేంద్రంలోని పోతార్ల బాబయ్య ఫంక్షన్ హాల్ లో బీజేవైఎం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన ఓటర్ల నమో నవ్ మత్ దాత సమ్మేళనంలో ప్రధాని నరేంద్రమోదీ పత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొని యువతను ఉద్దేశించి ప్రసంగించారు.దేశ అభివృద్ధి యువత చెలోనే ఉంది అని యువత ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా మోదీ సర్కారు సాగుతుందని వివిధ రంగాలలో అధ్బుతమైన మైలురాళ్ళను




అధిగమిస్తూ యువతకు బంగారుభవష్యత్తుకు మోదీ గ్యారంటి ఇస్తానన్నారు. ప్రతి ఒక్క ఓటరు తన ఓటుతో ప్రతిధ్వనించాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వా పాపయ్య గౌడ్,నూతన ఓటర్ స్టూడెంట్స్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర దిలీప్ గౌడ్, స్థానిక ఎంపిటిసి సుదర్శన్, బీజేవైఎం జిల్లా నాయకులు బోధ యాదగిరి రెడ్డి , సెల్ కన్వీనర్ బుగ్గని భరత్ కుమార్,బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, ముయ్యడా శివకుమార్, మీడియా కన్వీనర్ అఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గోల్లూరి కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్

మహేశ్వరం, జనవరి 25, (ప్రజా కలం)

ఎల్బీ స్టేడియంలో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ లో మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు గోల్లూరి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, యూత్ కాంగ్రెస్ మండల



ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే , ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్గ, తెలంగాణ ఇంచార్జ్ దీపా దాస్ మున్సి, తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్దార్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

## - కాంగ్రెస్ పార్టీ నాయకుడు పబ్బతి సురేందర్

## -కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్


**మహేశ్వరం, జనవరి 25, (ప్రజా కలం)** : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సర్దార్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పబ్బతి సురేందర్,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. సర్దార్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సర్దార్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పబ్బతి సురేందర్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజా సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల సమత ప్రకాష్ ముదిరాజ్ పబ్బతి సురేందర్ ఆధ్వర్యంలో సర్దార్ నగర్, కందుల శ్రీనివాస్ మౌత్కు అమృత సావిత్రి పార్వతి కుమ్మరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ లో అంకురం బూట్ క్యాంప్ ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్

మహేశ్వరం, జనవరి 25, (ప్రజా కలం)

ఇంక్విలాబ్, వై హబ్ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో "అంకురం బిజినెస్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం ను అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రతిమా సింగ్ ఐఏఎస్ ప్రారంభించడం



జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ మోడల్ స్కూల్ ,కే జి బి వి ల 13 టీమ్స్ విద్యార్థుల వినూత్న వ్యాపార ఆలోచనలను తెలుసుకొని వారిని అభినందించారు. వారికి వివిధ సూచనలు చేశారు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులలో ప్రతిభను పెంపొందిస్తాయని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమానికి హబ్ స్కూల్ గా వ్యవహరించిన మోడల్ స్కూల్ మహేశ్వరం ప్రిన్సిపాల్ ధనుంజయ్ సార్ గారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పాలమాకుల, బొంగులూరు , కందుకూర్ కేజీబీవీ కందుకూర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కందుకూర్ ఆర్డీఓ సూరజ్ కుమార్, మహేశ్వరం ఏమ్మెర్వో మహమ్మద్ అలీ,నరసింహ ఎంపీడీవో మహేశ్వరం,రవీందర్ రెడ్డి ఎంపీడీవో మహేశ్వరం,ఏ కృష్ణయ్య ఎంఈఓ మహేశ్వరం,సునీత అంధ్యానాయక్ ఎంపీపీ మహేశ్వరం, మహేశ్వరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్,శంకరయ్య ప్రధానోపాధ్యాయులు ఇంక్విలాబ్ నుండి నిఖిల , హరీష్ , హరి, పవన్,వై హబ్ నుండి అపూర్వ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్దమర్రి నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

### - దాతలు ముందుకొస్తేనే గ్రామ అభివృద్ధి చెందుతుంది

శామీర్ పేట్: జనవరి 25 (ప్రజా కలం ప్రతినిధి) మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. 34 లక్షల రూపాయల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్, వాటర్ ఫిల్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని దాతల సహకారంతో ఘనంగా గ్రామ అభివృద్ధి కోసం పాల్పడుతూ ఘనంగా



ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో గ్రామ అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన దాతలకు గ్రామ సర్పంచ్ అనురాధ రవీందర్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళి గౌడ్, స్థానిక సర్పంచ్ యంజాల అనురాధ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, కోఆప్షన్ నెంబర్లు, గ్రామ కార్యదర్శి మోహన్ సింగ్, కాంగ్రెస్ నాయకులు పొట్టిగారి నరసింహారెడ్డి, గ్రామస్తులు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### -మోడల్ స్కూల్ నుండి మహేశ్వరం చౌరస్తా వరకు విధ్యార్థులతో ర్యాలీ

### -అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, కందుకూరు ఆర్డిఓ ఎస్ సూరజ్,

### -మహేశ్వరం ఎమ్మార్వో మహమూద్ ఆలీ

మహేశ్వరం జనవరి 25, (ప్రజా కలం)

14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం పరిధి మహేశ్వరం మండలంలో గల మోడల్ స్కూల్ నుండి మహేశ్వరం చౌరస్తా వరకు విధ్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. మహేశ్వరం చౌరస్తాలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆర్డిఓ సూరజ్ కుమార్ విధ్యార్థులు హాజరైన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ సూరజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విధిగా తమ వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్, మహేశ్వరం తహశీల్దార్ మహమూద్ ఆలీ, మహేశ్వరం ఇంచార్జి ఎంపీపీ సునీత అంధ్య నాయక్, ఎంపీడీఓ నరసింహులు, ఎంఈఓ కృష్ణయ్య సిఐ ముని , మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధనుంజయ, నాయబ్ తహశీల్దార్ శేకర్ పాల్గొన్నారు.




## ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

### భూధాన్ పోచంపల్లిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై విద్యార్థుల ర్యాలీ

భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోట విజయభాస్కర్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.





# జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించాలి

## - గాదె రమేశ్ ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

**నాగర్ కర్నూల్ జనవరి 25(ప్రజాకలం ప్రతినిధి):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం ఉమ్మడి మహబూబ్నగర్ మాదిగ జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు నిర్వహించిన పాత్ర వెలకట్టలేదన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారులకు వచ్చిన పార్టీలు మాటలు చెప్పాయే కానీ చేతల్లో ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు.సుమారు 30 సంవత్సరాల పైగా జర్నలిస్టులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు కానీ పాలకులు మాత్రం ఎన్నికల ముందు హామీలు ఇస్తూ అధికారంలోకి రాగానే వాటిని దొంగలు తొక్కేస్తున్నారని విమర్శించారు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్ట్ యూనియన్లు డిమాండ్ చేస్తున్న ఎక్కడ కూడా గుంటెడ్ జాగ ఇచ్చిన సందర్భం లేదన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా పనిచేయకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జర్నలిస్టులు చేసి వైద్యం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రాలలో ఏర్పాటుచేసిన వెల్నెస్ సెంటర్లో పూర్తిస్థాయి వైద్యం అందట్లేదని ఆయన విమర్శించారు.సంక్రాంతి పండుగ తర్వాత జర్నలిస్టుల కోసం మీటింగ్ ఏర్పాటు చేస్తానని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటివరకు దాని ఊసేత్తడం లేదని లేదన్నారు.తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా మాదిగలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో మాదిగలకు సరైన ప్రాతినిధ్యం దక్కేలా ప్రభుత్వ అధినేతను కోరారు ఏంజెఎఫ్ నాయకులు హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్,దళిత ఉద్యమ నాయకులు జెట్టి ధర్మరాజు నల్లగొండ,భువనగిరి జిల్లాల అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ ఊదరి శ్యామ్,దళిత నాయకులు రాము,జయశంకర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం వనపర్తి, మహబూబ్నగర్,నాగర్ కర్నూల్ జిల్లాల నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

# ప్రభుత్వం మారిన తీరు మార్చుకొని అధికారులు

## -అక్రమాలకు స్థానిక నాయకుల అండ
## -మామూళ్ళ మత్తులో అధికారులు



**కూకట్ పల్లి, జనవరి 25, ప్రజా కలం ప్రతినిధి:** రాష్టంలో ప్రభుత్వం మారిన అధికారులలో మాత్రం మార్పు రావట్లేదు. సర్కిల్ 24 కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దేవినగర్ మెయిన్ రోడ్డు, జెనిసిస్ స్కూల్ ఎదురుగా అక్రమ దారులు ఏకంగా నాలపై స్లాబ్ వేసి దారిగా చూపిస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్న అదుకారులు చోద్యం చూస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు స్థానిక నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూకట్ పల్లి లో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో అక్రమదారులు చెరువులు, కుంటలు, నాలాలను సైతం వదలడంలేదు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి ఎజెంట్ల సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, జిఎచ్ఎంసి 8 డివిజన్ ల నాయకులతో పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అద్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరై రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో అవిజె జేమ్స్, పండరి, హనుమంతు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీలలో వచ్చే నెల నుండి

# ప్రత్యేక అధికారుల పాలన

## - ఈ నెలాఖరుతో ముగియనున్న సర్పంచుల పదవీకాలం
## - కొనసాగుతున్న మండల స్థాయి అధికారుల వివరాల సేకరణ
## - ఇక ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళనున్న జీపీలు



ఎల్లారెడ్డి జనవరి 25 ప్రజా కలం ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ఈ నెలాఖరుతో ముగిస్తున్న విషయం తెలిసిందే. తదనంతరం గ్రామాల్లో తిరిగి ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మండల స్థాయి అధికారులు చేస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పంచాయతీల వారీగా ప్రత్యేక అధికారులను నియమించే విషయమై మండల, జిల్లా స్థాయి ఉద్యోగుల వివరాలు సేకరిస్తున్నారు. గతంలో ఒక్కో ప్రత్యేక అధికారికి మూడు నుంచి నాలుగు గ్రామ పంచాయతీల బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుతం ఒక్క అధికారికి ఒక పంచాయతీనే పరిమితం చేయాలని ఉన్నతాధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా మండల పరిషత్, రెవెన్యూ, వ్యవసాయ, నీటిపారుదల శాఖ, మత్స్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, ఉద్యానవన, పశుసంవర్ధక, సంక్షేమ శాఖల అధికారుల వివరాలను సేకరిస్తున్నారు. పాలకవర్గాల పదవీకాలం ముగియగానే ప్రత్యేక అధికారుల నియామక ఉత్తర్వులు వెంటనే వెలువడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీల్లోని రికార్డులను భద్రపరిచే బాధ్యతలు తీసుకోవాలని ఇప్పటికే కార్యదర్శులకు ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది.

రికార్డులతో పాటు ఇతరత్రా ఆస్తుల వివరాలు తక్షణమే నమోదు చేసి స్వాధీనం చేసుకునేలా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు వెలువడ్డాయి. దీంతో పలువురు కార్యదర్శులు గ్రామపంచాయతీల ట్రాక్టర్లు, వాటితో పాటు ఇతరత్రా సామాగ్రి వివరాలు నమోదు చేయడం, వాటిని గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దనె ఉంచేలా చూస్తున్నారు. త్వరలోనే గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలనకు తెరలేవనుంది.

# పూర్ణిమ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ పూర్ణిమ హై స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడం వల్ల మానసిక ఉల్లాసంతో శారీరకంగా ధృడత్వంగా తయారవుతారన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ & కుత్బుల్లాపూర్ TRSMA చైర్మన్ డి. జానకి రాములు మాట్లాడుతూ...విద్యార్థుల అభివృద్ధి కోసం ఎన్ని సౌకర్యాలు అయినా కల్పించడానికి పాఠశాల సిద్ధంగా ఉంటుందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పే నాయకుల సంఖ్య సాధారణంగా ఎక్కువేనని, కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి అభివృద్ధి చేసే నాయకులు అరుదని అలాంటి నాయకులలో ఎమ్మెల్యే ఉండడం చాలా సంతోషకరమన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభివృద్ధి విషయంలో ఇలాగే ముందుకు సాగుతూ పౌర్ణమి నాటి చంద్రుడు వలె ఎప్పుడు వెలుగుతూ చల్లగా ఉండాలన్నారు. అదేవిధంగా పెద్దరికానికి విలువనిస్తూ నాకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఫిరోజ్, కోంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డబ్బు కిరణ్, సీనియర్ నాయకులు చింతల దేవేందర్ యాదవ్, స్కూల్ కరస్పాండెంట్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మీ ప్రేమ, అభిమానాలకు కృతజ్ఞుడను

## :ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

కృతజ్ఞత యాత్ర లో భాగంగా 13వ రోజైన గురువారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని దేవమ్మ బస్తీ, సంజయ్ పురి కాలనీ, జగద్గిరి నగర్, బీరప్ప నగర్ నందు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పర్యటించి కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాపై నమ్మకంతో ఇంతటి అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపేందుకే ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టానన్నారు. మీరు అందించిన ఇంతటి ఘన విజయంతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ కే.జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు కృష్ణ గౌడ్, మల్లేష్ గౌడ్, సయ్యద్ రషీద్, కృష్ణ గౌడ్, బాబు గౌడ్, బొగ్గుల సురేష్, మజ్జి శ్రీనివాస్, ఆజం, సాజిద్, శ్రీనివాస్ గౌడ్, పాపిరెడ్డి, దాసు, జగన్ ముదిరాజ్, జి.బిక్షపతి, సంతోష్, అప్పల శ్రీను, బసవేశ్వర్, చందు, సుజాత, శంకర్, బాలు, సంపత్ రెడ్డి, కిట్టు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి జిల్లా అధ్యక్షుడు పన్నాల కలిసిన బిజెపి నేతలు

**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత ఆధ్వర్యంలో గురువారం మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులుగా 2వసారి నియమితులైన పన్నాల హరీష్ చంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి రాష్ట్ర పార్టీ హరీష్ రెడ్డి మొదటిసారి అధ్యక్షులు తర్వాత తాను చేసిన కార్యక్రమాలు పార్టీని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళిన విధానానికి, కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్యలు ఉన్న సమయంలో నేనున్నాను అంటూ ముందుండే వ్యక్తి జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ చంద్ర రెడ్డి, పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేసే విధంగా నాయకులను కార్యకర్తలను ముందుండి నడిపించే నాయకుడు హరీష్ రెడ్డి అలాంటి వ్యక్తికి రాష్ట్ర పార్టీ మరోసారి అవకాశం ఇచ్చినందుకు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యువమోర్చా రాష్ట్ర ఆఫీస్ సెక్రటరీ రేవతి రెడ్డి, కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోల శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి జ్ఞాని ఈశ్వర్, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, రాజా రెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, డివిజన్ కార్యదర్శి జి శ్రీనివాస్, 127 డివిజన్ ఇంచార్జ్ సాయిప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులు నవీన్, మైనారిటీ మోర్చా అధ్యక్షులు జహంగీర్, యువమోర్చా నాయకులు కిరణ్, ఓబీసీ నాయకులు గోపాల్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి: కూన శ్రీశైలం గౌడ్



**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ బీజేవైఎం ఆధ్వర్యంలో ఐడీపీఎల్ జై కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఫస్ట్ టైం ఓటర్లతో కలిసి వర్చువల్ గా కూన శ్రీశైలం గౌడ్ వీక్షించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కుని రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫస్ట్ టైం ఓటర్లు పోలింగ్ రోజు హాలిడే గా భావించకూడదని, ప్రతి ఒక్కరు ఓటు వెయ్యాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయిరాం రెడ్డి, బీజేవైఎం నాయకులు ఒక్కంటి దయాకర్, వారాల మహేష్, జూల సందీప్, డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్, రాజేశ్వరరావు, బీజేవైఎం నాయకులు వేణు గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మనీష్, శ్యామ్ కిరణ్ రెడ్డి, తేజ, నాగ, అజయ్ రెడ్డిలు పాల్గొన్నారు

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com